ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 6-11-2026 పేజీలు : 16



సచివాలయం.. ఈ నెల 10 నుంచి ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆహ్వానించిన దేవాలయ కమిటీ సభ్యులు,అర్చకులు.హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎంఎల్ ఏ మధుసూదన్ రెడ్డి.

3 పేజీలో...

ఈ దీపావళికి ఇందిరమ్మ ఇంట్లోనే దీపం వెలిగించండి

- పేదల ఆనందంలో భాగస్వాములు కండి
- కాంగ్రెస్ శ్రేణులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు



12 పేజీలో...

బ్యారేజీలు.. భద్రం



- నిపుణుల సూచనల మేరకే పునరుద్ధరణ పనులు
- డిసెంబర్‌లో పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయండి
- దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా దిగువ గోదావరి జలాల సద్వినియోగం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

కేంద్ర ప్రభుత్వ సంస్థలు, డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచనల ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న మూడు బ్యారేజీలను సురక్షితంగా తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలపై మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

9 పేజీలో...

బీఆర్ఎస్ పోరాటంతో రైస్ మిల్లు సీజ్

- అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

2 పేజీలో...

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) :అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను అటవీశాఖ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు.



3 పేజీలో...

రైతులకు జరిగిన పంట నష్టంపై క్షేత్రస్థాయిలో

పరిశీలన



భిక్కనూర్ నవంబర్05 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాభావ పరిస్థితులు, ఇతర కారణాలతో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సునీత, ఏఈఓ లత, జీపీఓ అశోక్, ఆర్ఐ నజుముద్దీన్ పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటల సాగు వివరాలు, నష్టానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, ఉప సర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు మాధవరెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఎండిపోయిన పంటలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన సహాయం అందించాలని ఈ సందర్భంగా మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

కరవు పరిస్థితులలో అప్పుల్లైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలబడాలి



3 పేజీలో...

- రుణాలు ఇచ్చి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి
- పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలి

క్యాటరింగ్ బిల్లుకు లక్ష లంచం.. చివరకు ఏసీబీ వలలో!



13 పేజీలో...

రెండ్లగూడ గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం



జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) :రేండ్లగూడ గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్నారం మండలంలోని రెండ్లగూడ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ అ ల్లం మాధవి రవి అధ్యక్షతన ఖేత్ బచావో అభియా న్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి సయ్యద్ అక్రముల్ల మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడు తూ పంటలు సాగు చేయాలని రసాయన మందు ల ఉపయోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను ఉ పయోగించాలని సూచించారు. అదేవిధంగా యా సంగిలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నా రు.

వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవు

-హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్



జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ సూచించారు. గురువారం రోజున జన్నారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఉమాశ్రీ ఆదేశానుసా రం మండలంలోని రాంపూర్ గ్రామంలో వైద్య శిబి రం నిర్వహించి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం హెల్త్ అసిస్టెంట్ కమ లాకర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రస్తుతం ప్రబలే మ లేరియా ,డెంగ్యూ ,వైరల్ ఫీవర్ లు, టైఫాయిడ్ డ యేరియా లాంటి వ్యాధులకు గురికాకుండా ఉండా లంటే ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశు భ్రత ,పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించి దోమలు పుట్ట కుండా, కుట్టకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప రిశుభ్రమైన నీరు, పౌష్టికాహారం తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూతి రా మయ్య, ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం పద్మ, ఆ శ కార్యకర్త వసంత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి యువత భక్తిమార్గం వైపు అడుగులు వేయాలి

- ప్రముఖ పారిశ్రామికవేత్త మాదాడి పూర్ణచందర్రావు



జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) : నేటియువ త చెడు వ్యసనాలకు దూరంగా వుండి భక్తి మార్గం వైపు అడుగులు వేయాలని ప్రముఖ పారిశ్రామికవే త్త మాదాడి పూర్ణచందర్రావు అన్నారు. సద్గురు శ్రీ శ్రీ యోగానంద భారతి స్వామివారి ఆశీర్వాదంతో ఆయన గురువారం రోజున జన్నారం మండలంలో భగవద్గీత పుస్తకాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువ త చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మి క చింతన, భక్తి మార్గం వైపు అడుగులు వేయాలని, భగవద్గీతలోని విలువైన బోధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని జీవితంలో ఆచరించాలని సూచించా రు. యువతలో ఆధ్యాత్మిక భావాలు, నైతిక విలు వలు పెంపొందించడంతో పాటు ధర్మబద్ధమైన జీవ న విధానంపై అవగాహన కల్పించేందుకు భగవద్గీ త ఎంతోగానో ఉ పయోగపడుతుందని ఆయన పే ర్కొన్నారు. అదేవిధంగా భగవద్గీత పుస్తకాలు క వ్వాల్ కొత్తపేట గ్రామంలోని శ్రీ యోగనంద లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానంలో అందుబాటులో ఉంచ బడతాయని ఆసక్తి గల భక్తులు దేవస్థానాన్ని సంద ర్శించి భగవద్గీత పుస్తకాలను పొందవచ్చని తెలి పారు.ఈ కార్యక్రమంలో కాశెట్టి లక్ష్మన్, కొత్త శ్రీనివా స్, లక్ష్మీరాజాం,సతీష్ గౌడ్, జెల్ల భీమయ్యా, లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పోరాటంతో రైస్ మిల్లు సీజ్

- అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



బెల్లంపల్లి నవంబర్ 5 విజన్ ఆంధ్ర : నెన్నెల మండలం నందులపల్లిలోని శ్రీలక్ష్మి--శ్రీనివాస రైస్ మిల్లును విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేయడం బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి విజయమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మిల్లులో ప్రభుత్వ ధాన్యానికి సంబంధించిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మిల్లులో అక్రమాలు జరుగుతున్నాయని తాము చేసిన పోరాటానికి ఫలితం లభించిందన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో తమ పోరాటాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరిగినా వెనక్కి తగ్గలేదన్నారు. మిల్లులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిల్లులో ఎస్సీ మహిళను బినామీగా ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలపై త్వరలో ఆదాయపు పన్ను శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు, ప్రభుత్వానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం, తుడుం దెబ్బ అధ్యక్షుడు మానేపల్లి భీమయ్య (శ్రీను), గ్రామ పార్టీ అధ్యక్షుడు భీమరాజుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం కృష్ణస్వామి, అబ్బర్ల శ్రీశైలం, ఆశన్న, తాజ్, సంతోష్, దుర్గయ్య, ప్రవీణ్, సర్వర్ పాషా, నవీన్, చోటు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా భూ హద్దుల గుర్తింపు..

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

- పోచంపల్లి రి సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



రేగొండ, నవంబర్ 5(విజన్ ఆంధ్ర) భూముల రిసర్వ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు గురువారం రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ఇప్పటివరకు 443 ఎకరాల భూమి ఈ సర్వే పూర్తయినట్టు అధికారులు వివరించారు పోచంపల్లి లింగాల గ్రామాల్లో రెండు ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్ భూముల హద్దుల గుర్తింపు తో రైతులు సహకరించాలని సూచించారు సర్వేల ఏమైనా అభ్యంతరాలు సమస్యలు ఉంటే నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు సర్వే పూర్తయ్యాక రైతులకు నోటీసులు జారీ చేస్తామని వాటిపై 50 రోజుల్లో గా అప్పులు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు గ్రామంలోని చెరువులు పంట కాలువల పంట కాలువల అక్రమాలను తొలగించి వాటికి సర్వే ప్రకారం భూముల హద్దులు స్పష్టం అవడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత పెరిగి భవిష్యత్తులో వివాదాలు తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు ఈ తనిఖీలు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి కుసుమకుమారి తాసిల్దార్ శ్వేతా రావు సర్పంచ్ కేశిరెడ్డి సబిత ప్రతాపరెడ్డి కార్యదర్శి రాజకుమార్ సర్వే సిబ్బంది అధికారులు రైతులు పాల్గొన్నారు.



లోతొర్రె గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) : లోతొర్రె గ్రామంలో సర్పంచ్ బోడ శంకర్ నాయక్ స్మార్ట్ రేష న్ కార్డులను ప్రజలకు అందజేశారు.గురువారం రో జున జన్నారం మండలంలోని లోతొర్రె గిరిజన గ్రా మంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స ర్పంచ్ బోడ శంకర్ నాయక్ చేతుల మీదుగా గిరిజ నులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ముం దుగా సర్పంచ్ అధ్యక్షతన షోషల్ ఆడిట్ పై గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉ పాధి హామీ పథకం కింద చేపట్టిన ప్రభుత్వ పనుల వివరాలు, ఖర్చులు తదితర అంశాలను అధికారు లు ప్రజలకు వివరించారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప లు సంక్షేమం పథకాలను ప్రవేశపెడుతోందని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అం దుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ ప సర్పంచ్ జ్ఞానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి జాక్, షోషల్ ఆడిట్ డి ఆర్ పి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సమన్వయం కీలకం!

--పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ -టీచర్స్ సమావేశం



భిక్కనూర్ నవంబర్ 05 (విజన్ ఆంధ్ర): భిక్కనూరు మండలంపెద్ద మల్లారెడ్డి గ్రామంలో విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి సమగ్ర వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో నిర్వహించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశంలో వక్తలు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా సామర్థ్యం, అభ్యసన స్థాయి, వ్యక్తిగత ప్రతిభ, నైపుణ్యాలు తదితర అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల ప్రగతిని సమగ్రంగా తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు.

విద్యార్థుల అభివృద్ధి కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా ఇంటి వద్ద కూడా తల్లిదండ్రుల పర్యవేక్షణ, ప్రోత్సాహం అవసరమని ఉ పాధ్యాయులు పేర్కొన్నారు. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, చదువుతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికానం, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడమే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ప్రధాన ఉద్దేశమని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీధర్, ఎన్సీసీ ఆఫీసర్, అనిల్ కుమార్, సీఆర్పీ ఈశ్వర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరవు పరిస్థితులలో అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలబడాలి

- రుణాలు ఇచ్చి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి
- పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలి

మహబూబ్ నగర్ : ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నందున అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బ్యాంకర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కరువు పరిస్థితులు, రైతులకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన సహాయక చర్యలు, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం కరువు ప్రభావిత మండలాలను గుర్తించిందని, జిల్లాలో చిన్న చింత కుంట,కోయిల్ కొండ తీవ్ర కరవు మండలాలుగా, గండీడ్ , హన్వాడ,మహబూబ్ నగర్ రూరల్,దేవరకద్ర అడ్డా కల్, మూసాపేట,.మహబూబ్ నగర్ అర్బన్,బాలా నగర్,రాజా పూర్,జడ్చర్ల, కౌకుంట్ల మధ్యస్థ కరవు మండలాలుగా
ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు
కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు ఉపశమనం కల్పించేందుకు ఎస్ఎల్‌బీసీ (నాబార్డ్), ఆర్‌బీఐ (=దీ×) మార్గదర్శకాల ప్రకారం పంట రుణాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సూచించారు. తీవ్ర కరువు ప్రభావిత రెండు మండలాలకు రైతులకు 12 నెలల మారటోరియం కల్పించడంతో పాటు రుణాల చెల్లింపు కాలపరిమితిని మొత్తం 60 నెలల వరకు(మార టోరియం తో కలిపి)పొడిగించే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. మధ్యస్థ 11 కరవు మండలాలకు రైతులకు 12 నెలల మారటోరియం కల్పించడంతో పాటు రుణాల చెల్లింపు కాలపరిమితిని మొత్తం 36 నెలల వరకు(మార టోరియం తో కలిపి)పొడిగించే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు.
ఈ మార్గదర్శకాలను బ్యాంకర్లు సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు.
కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమయంలో రుణాల చెల్లింపుల కోసం వారిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని కలెక్టర్ బ్యాంకు అధికారులకు స్పష్టం చేశారు. రైతుల పట్ల మానవతా దృక్పథంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు., నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు రుణ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

కరువు ప్రభావిత రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు పూర్తి పిసహకారం అందించాలని, రైతులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించేలా సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రైతులకు అందించాల్సిన రుణ సదుపాయాలు, రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి
మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి.. రైతు వేదికలు, గ్రామసభల ద్వారా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో బ్యాంకులు అందిస్తున్న సేవలు వివరించాలని అధికారులకు సూచించారు.

అర్హులైన రైతులకు కొత్త రుణాలు అందించి వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల కు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు.
ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను అర్హులకు బ్యాంకు సిబ్బంది అందించేలా చర్యలు చేపట్టాలన్నారు

సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఎల్.డి.యం.చంద్ర శేఖర్,నాబార్డ్ ఏ.జి.యం.షణ్ముఖ చారి,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

బాసరలో వేదఘోష.. సంగీత సేవతో శోభాయమానంగా అమ్మవారి ఆరాధన

- వేదమంత్రాలతో చండీ హోమం..
- మధురమైన గానంతో అమ్మవారికి సంగీత నీరాజనం



బాసర, నవంబర్ 05: విజన్ ఆంధ్ర: నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఒకవైపు వేదపండితులు వేదమంత్రాల ఘోషతో నిత్య చండీ హోమాది క్రతువులను నిర్వహిస్తుండగా, మరోవైపు గాయకులు మధురమైన సంగీత సేవతో అమ్మవారిని ఆరాధించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గోదావరి తీరాన కొలువైన అమ్మవారి సన్నిధిలో వేదమంత్రాల నాదం, సంగీత స్వరాలు కలగలిసి భక్తి పారవశ్యాన్ని నింపాయి.సంగీత సాహిత్య సమలంకృతే.. వైష్ణవి, భార్గవి, వారాహి, త్రిగుణాత్మికే.. అంటూ అమ్మవారి మహిమను కీర్తించే భక్తి గీతాలను ఆలపించి సంగీత నీరాజనం సమర్పించారు. సిద్దిపేటకు చెందిన విపంచి నాద నిలయం వ్యవస్థాపకులు శశిధర శర్మ కుటుంబ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి మధురమైన గానం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తులు సంగీత గీతాలను ఆస్వాదిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. సంగీతం కేవలం వినోదం మాత్రమే కాదని, అది అమ్మవారికి సమర్పించే పవిత్రమైన సేవ అని తమ గానంతో చాటిచెప్పారు.ఆలయ ఈవో అంజనాదేవి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు విశేష ఆనందాన్ని కలిగిస్తున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి దర్శనం, ప్రసాద వితరణ, హోమ కార్యక్రమాలు సజావుగా కొనసాగాయి.ముగ్గురమ్మలకు నిలయమైన బాసర క్షేత్రంలో వీణాపాణి, వేదస్వరూపిణి అయిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు జ్ఞానప్రదాయినిగా విరాజిల్లుతున్నారు. వేదవ్యాస భగవానుడు తపస్సు చేసిన పవిత్ర పుణ్యభూమిగా ఈ క్షేత్రానికి విశిష్ట గుర్తింపు ఉంది. వేదమంత్రాల ఘోషతో పాటు సంగీత సేవలతో అమ్మవారిని ఆరాధించడం భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తోంది. ఇలాంటి వైదిక, సంగీత కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని భక్తులు కోరుతున్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- మంగంపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా పంబల గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికలి



జిన్నారం/ నవంబర్ 05 (విజన్ ఆంధ్ర న్యూస్) : జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగంపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని గౌరవ ముదిరాజ్ సంఘం పెద్దలు యువకుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పంబల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతల చెరువు బిక్షపతి, కోశాధికారి అబ్బుగారి రాములు, గోపురాల రాజు, సలహాదారులు మన్నే రఘు, జిల్లా రవీందర్, కార్యవర్గ సభ్యులు ఎగుల వెంకటేష్, చింతల చెరువు బిక్షపతి, కట్ట రాజు, ఎగుల శ్రీశైలం, మాచబోయిన రాజు, మాచబోయిన శ్రీశైలం, నాయకోటి లక్ష్మీనారాయణ, చింతల చెరువు వీరేశం, ముదిరాజ్ సంగం సభ్యులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) :అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను అటవీశాఖ అధికా రులు పట్టుకొని సీజ్ చేశారు. జన్నారం ఎఫ్ ఆర్ ఓ బాబా ఖాదర్ వలి తెలిపిన వివరాల ప్రకారం గురు వారం ఉదయం అటవీశాఖ అధికారులు పెట్రోలిం గ్ నిర్వహిస్తున్న సమయంలో మండలంలోని చిం తగూడ గ్రామం వద్ద ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను అపి తనిఖీ చేయగా ఇసుక తరలించడానికి ఎలాం టి అనుమతి పత్రాలు లేకపోవడంతో టిప్పర్ ను సీజ్ చేసి రేంజుకు తరలించి విచారణ చేపడుతు న్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడు తూ టైగర్ జోన్ పరిధిలోని ఎకోసెన్సిటివి జోన్ పరి ధిలో అక్రమంగా ఇసుక తరలించడం చట్టరీత్యా నే రమని ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శంకర్, బిట్ అధికారి, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కెనాల్ గట్టుపై చెట్టు నరికివేత.. రూ.16 వేల జరిమానా

లక్షెట్టిపేట నవంబర్ 05(విజన్ ఆంధ్ర) అనుమతులు లేకుండా చెట్టును నరికివేసిన ఘటనపై అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. అటవీ అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు బిరుదుల చిన్నరాజు తండ్రి రాజ నరసయ్యకు చెందిన భూమి సమీపంలోని కెనాల్ గట్టుపై దురుషణం చెట్టును నరికివేసినట్లు గుర్తించారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు నరికివేసిన చెట్టుకు కొలతలు తీసి, దాని విలువను రూ.5,412గా నిర్ధారించారు. అటవీ నిబంధనల ప్రకారం రూ.16 వేల జరిమానా విధించనున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో లక్షెట్టిపేట అటవీ సెక్షన్ అధికారి అల్తాఫ్ హుస్సేన్, ఫారెస్ట్ బీట్ అధికారులు చంద్రశేఖర్, సుమలత పాల్గొన్నారు.



విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి....

- ఎంఐఎం ఎమ్మెల్సీ రియాజుల్ హసన్

- బెల్లంపల్లిలో పదో తరగతి గైడ్స్ పంపిణీ

బెల్లంపల్లి నవంబర్ 5(విజన్ ఆంధ్ర) : విద్యార్థులు చదువుకు ప్రాధాన్యమిచ్చి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎంఐఎం ఎమ్మెల్సీ రియాజుల్ హసన్ ఎఫెండీ సూచించారు.
సాలారే మిల్లత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి పట్టణం ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండీ ఇమ్రోజ్, ఉపాధ్యక్షుడు బాబా, నాయకులు బషీర్, అప్రోచ్, ఫెయిర్‌హౌస్, సమీ తదితరులు పాల్గొన్నారు.



మిలిగిరిపేటలో ఇంకుడు గుంతల నిర్మాణం

- భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - సర్పంచ్ షాబుద్దీన్

సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలం మిలిగిరిపేట గ్రామంలో భూగర్భ జలాలను పెంచేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన రోడ్లు, ప్రభుత్వ పాఠశాల ఆవరణ, పంచాయతీ భవనం, బోరుబావుల వద్ద, వర్షపు నీరు వృధాగా పోయే ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు తవ్వుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ షాబుద్దీన్ గారు మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టుకుంటేనే భూగర్భ జలాలు పెరుగుతాయి. ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో ఇంకుడు గుంత తవ్వాలి. నీటిని వృధా చేయకుండా భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు.



సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జి. సృజన

- ఈ వారంలోనే బ్రిడ్జి ముందు ఉన్న నిర్మాణాలు,

- ఫుట్‌పాత్‌ల తొలగింపునకు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ?

- వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు స్పష్టమైన సూచనలు



కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పౌర మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్ గురువారం ఉదయం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్‌తో కలిసి జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ రోడ్డులోని సుభాష్ నగర్ వద్ద నిర్మాణంలో ఉన్న స్టీల్ బ్రిడ్జి పనులను కమిషనర్ పరిశీలించారు. పనుల ప్రస్తుత పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులను త్వరితగతిన తొలగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

అడ్డంకులు తొలగించాలని ఆదేశం

స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ముందు ఉన్న భవనాలు, ఫుట్‌పాత్‌లను ఈ వారంలోగా తొలగించి, నిర్మాణ పనుల కోసం ఇంజనీరింగ్ అధికారులకు స్థలాన్ని అప్పగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. వీలైనంత త్వరగా స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారునికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌తో పాటు జీడిమెట్ల సర్కిల్-55 డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, కొంపల్లి సర్కిల్-56 డిప్యూటీ కమిషనర్ లావణ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏసీపీ సురేందర్ రెడ్డి, యూబీడీ మేనేజర్ మహేందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దుర్గా ప్రసాద్ తదితరులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్‌డబ్ల్యూఎం) శివ ప్రకాష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్‌డబ్ల్యూఎం) సాయి నికితా సేన్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి విరాళంగా వెండి షటారీ,యాభై కుర్చీలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోని అమ్మవారికి గురువారం రోజున మిల్కూరి కన్నయ్యలక్ష్మి దంపతులు హుస్నాబాద్ శ్రీ అమ్మవారికి యాభై వేల రూపాయలతో 248 గ్రాములు గల వెండి షటారి (షటగోపం) అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించి దేవస్థానానికి అందచేశారు.మరియు హుస్నాబాద్ ప్రాంత ఐఏఎస్ అధికారి గాజుల శ్యామ్ ప్రసాద్ లాల్-మాధవి కుమారి దేవస్థానానికి యాభై కుర్చీలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి.కిషన్ రావు,ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర శర్మ సిబ్బంది నీల కుమారస్వామి,పున్న హనుమంతు,గీకూరు రమేష్,వీర రాజు, తదితరులు పాల్గొన్నారు

కపాస్ క్రాంతి పథకం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

- హుస్నాబాద్ వ్యవసాయ అధికారి వేల్పుల పూజ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 5 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కపాస్ క్రాంతి పథకం ద్వారా పత్తి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ తెలిపారు.ఈ సందర్భంగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా తక్కువ సమయంలో పంటను పూర్తి చేసుకుని,తదుపరి పంట సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.గురువారం రోజున మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన రైతు తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నూజీవీడు సీడ్స్‌కు చెందిన అర్మిత పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఏవో పూజ మాట్లాడుతూ గత వర్షాకాలంలో కపాస్ క్రాంతి పథకంలో భాగంగా అర్మిత రకం పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసినట్లు తెలిపారు.ఈ విధానంతో గులాబీ రంగు పురుగు ఉద్ధృతిని తగ్గించడంతోపాటు దిగుబడి, ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ సాగు విధానానికి స్వల్పకాలిక అర్మిత బీటీ-2 రకం విత్తనాలను ఎంపిక



చేసుకోవాలని సూచించారు. పంట ఎదుగుదలను నియంత్రించి,పూత, కాయలు సమానంగా ఏర్పడేందుకు మేపిక్వాట్ క్లోరైడ్ మందును విత్తిన 45, 60, 80వ రోజుల్లో మూడు విడతలుగా పిచికారీ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్, కంపెనీ ప్రతినిధులు టెరిటరీ సేల్స్ మేనేజర్ నీల రాజు, ఎండీవో లెమన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులకు స్వస్తి పలకండి..

జూట్ సంచులనే వినియోగించండి

కూరగాయల సంతను సందర్శించిన రబింద్ర ప్లే స్కూల్ విద్యార్థులు



ముధోల్, నవంబర్ 05: విజన్ ఆంధ్ర : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రబీంద్ర ప్లే స్కూల్ విద్యార్థులు పిలుపునిచ్చారు. గురువారం ముధోల్ మండల కేంద్రంలోని కూరగాయల సంతను విద్యార్థులు సందర్శించి వ్యాపారులు, వినియోగదారులకు ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పర్యావరణానికి మేలు చేసే జూట్ సంచులను వినియోగించాలని నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. చిన్నారులు చేపట్టిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హేమలత పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

నవంబర్ 10న చలో కలెక్టరేట్‌కు సీపీఐ పిలుపు

బెల్లంపల్లి నవంబర్ 5 విజన్ ఆంధ్ర : ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడి పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నవంబర్ 10న నిర్వహించనున్న చలో కలెక్టరేట్ ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గురువారం బెల్లంపల్లిలోని సీపీఐ కార్యాలయంలో విడుదల చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పంటలు నష్టపోయిన రైతులు, కౌలుదారులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, తెల్లరేషన్ కార్డుదారులందరికీ సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణాలు మాఫీ చేయడంతో పాటు పశువులకు మేత, తాగునీరు అందించాలని కోరారు. సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 10న మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, మేకల రాజేశం, నాయకులు కే. తిరుపతి, జి. మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్ కాశబోయిన రవీందర్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం

రవీందర్ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన హుస్నాబాద్ ప్రాంత జర్నలిస్ట్ లు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గొల్లగుంట గ్రామానికి చెందిన ప్రముఖ న్యూస్ ఛానల్ రిపోర్టర్ కాశబోయిన రవీందర్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రవీందర్ ఆకస్మిక మరణం బాధాకరమని,ఆయన మృతి జర్నలిజం రంగానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు.విధి నిర్వహణలో జర్నలిస్టుగా ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తూ తన వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన రవీందర్ మృతి పట్ల మంత్రి సంతాపం వ్యక్తం చేశారు.

జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో తీవ్ర సంతాపం, ఘన నివాళి

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొల్లగుంట గ్రామానికి చెందిన కాశబోయిన రవీందర్ (40) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.ఇంటి వద్ద తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.రవీందర్ ప్రముఖ న్యూస్ ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో ప్రజా సమస్యలపై స్పందించే మంచి నైతిక విలువలు ఉన్న జర్నలిస్టు మిత్రున్ని కోల్పోయామని,రవీందర్ మృతి చెందడం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.రవీందర్ కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు.



రవీందర్ భౌతిక కాయంపై పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.రిపోర్టర్ రవీందర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరులు బానోతు హనుమంతు నాయక్, మహ్మద్ ఖుద్రత్ అలీ, కనుకుంట్ల శ్రీనివాస్, మాటూరు గోపి,ఠాకూర్ నర్సింగ్, ఆకుల రాజు,ఎండీ అక్రమ్,రాహుల్,వచ్చిమట్ల శివ,చిట్టెంవల్లి శ్రీనివాస్,పరకాల వంశి, లావుడియా దేవేందర్ నాయక్, చెరుకు సతీష్,కొయ్యడ అనిల్, గడిపే శేఖర్,మార్కరాజు, తౌడు దిలీప్,గుర్రపు శ్రీనివాస్, కొత్త పూర్ణచందర్, పచ్చిమట్ల నరేష్,పున్న శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తురటిలో రూ.50 లక్షలతో శివాలయ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు

- గ్రామస్తులకు అనుమతి పత్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



ముధోల్, నవంబర్ 05: విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని తురటి గ్రామంలో సుమారు రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ శివాలయ నిర్మాణానికి సంబంధించి రూపొందించిన ప్రణాళిక, అంచనా వ్యయ వివరాలు, సాంకేతిక అనుమతి పత్రాలను ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. శివాలయ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, దేవాదాయ శాఖ కమిషనర్‌కు, ప్రత్యేకంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌరా శ్యాంసుందర్, వీడీసీ అధ్యక్షుడు పులి ముత్యం, కోశాధికారి సట్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలి

- ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

- సిరిపురంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



లింగాల గణపురం నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించి, గ్రామంలో ఎన్రోల్మెంట్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బస్వాగని బాలమల్లేష్, గ్రామ ఎన్రోల్మెంట్ ఇన్‌చార్జి బర్ల రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి చీటకోరు ఉపేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లింగాల గణపురం మండల కన్వీనర్ చౌదరపల్లి శేఖర్, ఎదునూరి వీరన్న, కాంటెస్టెడ్ సర్పంచ్ బొమ్మేళ్ల నాగులు గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ చౌదరవల్లి శేఖర్ మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి పట్టభద్రుడిని కలిసి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బర్ల యాదగిరి, ఏండ్రు ప్రకాష్, బస్వాగని వెంకటేష్, హరీష్, కంతి మహేందర్, చిటకోరు ప్రేమ్ కుమార్, కృష్ణారెడ్డి, దయాస్వామి, బస్వాగని రమేష్, కల్లెం సంజీవులు, జిల్లెల భాస్కర్, బర్ల ఐలయ్య, యువ నాయకులు ప్రశాంత్, కార్తీక్, శ్రీకాంత్, ఏలా శ్రీను, బోడిగే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు ఎవరి వైపు?

- ఓటు నమోదుకు ముగ్గు చూపని పట్టభద్రులు

- అధికార పక్షమా ప్రతిపక్షమా లేదా కేంద్ర అధికార పక్షమా?

- 34 అసెంబ్లీ స్థానాల పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారు

- కాంగ్రెస్ పార్టీ భవితవ్యం ప్రశ్నార్థకమా?



తొర్రూర్ డివిజన్ నవంబర్ 05(విజన్ ఆంధ్ర) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్ర అధికార పక్షానికా, ప్రతిపక్షానిక లేదా కేంద్ర అధికార పక్ష పార్టీ కా అనేది త్వరలో తేలిపోతుంది. పోయిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండో ప్రాధాన్య ఓటు తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందారు. అప్పుడు రాష్ట్రంలో అధికార పక్షంగా భారత రాష్ట్ర సమితి ఉన్నది. ఇప్పుడు తీన్మార్ మల్లన్న సొంత పార్టీ పెట్టుకొని అభ్యర్థిని,నిలిపే,ప్రయత్నాలలో,ఉన్నాడు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. కాంగ్రెస్ పార్టీ ముందుగానే, అభ్యర్థిని, ప్రకటించింది. కాంగ్రెస్.పార్టీ,అభ్యర్థి,తుంగతుర్తి ,మరియు సూర్యాపేట,నుండి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా,గెలుపొందిన,మాజీ ,ఎమ్మెల్యే , మాజీమంత్రి. రామ్రెడ్డిదామోదర్,రెడ్డితనయుడు.రామ్రెడ్డి,సర్వోత్తమ్,రెడ్డిపోటీలోఉన్నారు. ఇతనునల్గొండ, ఖమ్మంజిల్లాలలో, సొంత, బంధువర్గం, అధికారపక్షం, కావడం ఉప ముఖ్య మంత్రి, బట్టి.విక్రమార్క, మంత్రులు.ఉత్తంకుమార్రెడ్డి, కోమటిరెడ్డి.వెంకటరెడ్డి,పొంగులేటి .శ్రీనివాసరెడ్డి, తుమ్మల .నాగేశ్వరరావు,సీతక్క, రాజ్యసభ సభ్యులు. వేం. నరేందర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి.కడియం. శ్రీహరి,ప్రభుత్వ, చీఫ్.విప్. రామచంద్రనాయక్,పాలకుర్తి.ఎమ్మెల్యే .యశస్విని రెడ్డి, మాజీమంత్రి. కొండా.సురేఖ, కోమటిరెడ్డి.రాజ గోపాల్,రెడ్డిఎమ్మెల్యేలు, యం.పి.లు., కడియం. కావ్య,పోరిక. బలరాం, నాయక్, రామసహాయం, రఘువీర్, రెడ్డి,చామల ,కిరణ్కుమార్, రెడ్డి,కుందూరు..రఘువీర్, రెడ్డి, అధికారపక్షం,ఉండడంతో, రాంరెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, గెలుపు పై ధీమాతో,ఉన్నారు.ఒకవేళఅధికారపక్షంఆశలు,తారుమారైతే మంత్రులు ఎమ్మెల్యేలు పరిస్థితి,వచ్చేఅసెంబ్లీఎన్నికలపై వారి బవితవ్యం ఏంటా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

– బి ఆర్ ఎస్ ఆశలు ఫలించేనా?

ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోయినసారి రెండో ప్రధానితో ఓటుతో ఓడిపోయిన రాకేష్ రెడ్డికి ఈసారి అవకాశం ఆ పార్టీ ఇచ్చేనా? వేరే అభ్యర్థిని రంగంలోకి వస్తారా అనేది ప్రశ్నార్థకం అది ఆ పార్టీ నిర్ణయం. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో 34 అసెంబ్లీ, స్థానాలలోపట్టును,నిలుపుకునే విధంగా కాంగ్రెస్ప్రభుత్వం,ప్రజలకు, ఎలాంటి,సౌకర్యమైన,పాలనఅందించడం,లేదని,సాగునీరు,తాగునీరు, ఆర్ గ్యారంటీలు, మహిళలకు అభయహస్తం, 2500ఇవ్వలేదని, నిరుద్యోగభృతి లేదని, రోజు ప్రభుత్వంపైపోరు.కొనసాగిస్తూనే ఉంది.. , మాజీ,మంత్రులు ..ఎర్రబెల్లి .దయాకర్,రావు, మాజీమంత్రి ప్రస్తుత, సూర్యాపేట. ఎమ్మెల్యే .జగదీశ్వర్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, డీఎస్.రెడ్యానాయక్, సత్యవతిరాథోడ్, మాజీస్పీకర్, సిరికొండ, మధుసూదనాచారి,మాజీ.ఉపముఖ్యమంత్రి తాటికొండ, రాజయ్య, మాజీఎమ్మెల్యేలు , వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, శంకర్, నాయక్,ప్రస్తుతజనగామఎమ్మెల్యే.పల్లా.రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ముద్దిరాజు. రవిచంద్ర, మాజీ,ఎంపీ, మాలోత్. కవిత, నామా.నాగేశ్వరరావుఒంటి నాయకులు ఉన్న భారత రాష్ట్ర సమితి పట్టు నిలుపుకొని బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో సత్తా చాటుతారా అని ప్రజలు వేచి చూస్తున్నారు.

బిజెపి సత్తా చాటేనా?

పోయిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమెందర్ రెడ్డి మూడో స్థానంలో నిలిచారు.ఈ ఎన్నికల లో అభ్యర్థి ని నిర్ణయించలేదు. తెలంగాణలో పాగా వేయాలంటే ఎన్నికలలో సత్తా నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జాతీయ ఎస్టి కౌన్సిల్ సభ్యులు హుస్సేన్ నాయక్, సంకినేని .వెంకటేశ్వరరావు, బూర.నర్సయ్య.గౌడ్ , బిజెపి అగ్రనేతల ప్రచారం తో కలిసి వచ్చే ఆశలపైబిజెపి,భవితవ్యం ఆధారపడి ఉందని నిపుణుల అంచనా.

మూడో ప్రాధాన్య ఓటుతో భవితవ్యం తేలే అవకాశమా

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ,జనసేన,టి తెలంగాణ రక్షణసేన, ,వామపక్షాలు,బి .ఎస్ .పి , పార్టీ లు, స్వతంత్ర అభ్యర్థుల తో రెండో ప్రాధాన్య ఓటు తో కూడా గెలుపు తేలే అవకాశం ఉండదు .మూడో ప్రాధాన్య ఓటు తో గెలుపు ను అంచనా వేయలేని పరిస్థితి. మొదటి ప్రాధాన్యత ఓటు కంటే రెండో ప్రాధాన్యత ఓటు వచ్చిన వారికే ఎక్కువ అవకాశాలు ఉండే,సూచనలు,కనిపిస్తున్నాయి. ఈ పార్టీలతో మూడో ప్రాధాన్యత ఓటు ప్రాముఖ్యతతో కోరుకున్న ఎన్నిక.



చౌటకూర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ నుంచి నీటి వృథా..

- వెంటనే స్పందించిన అధికారులు

- విజన్ ఆంధ్ర రిపోర్టర్ సమాచారం..

- ఘటనాస్థలికి చేరుకుని నీటి వృథాను అరికట్టిన అధికారులు

చౌటకూర్ నవంబర్ 05 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని ఎంపీ డిక్షనరీ కంపెనీ ఎదురుగా జాతీయ రహదారి 161 (అపోలో--నాందేడ్ హైవే) పక్కన ఉన్న మిషన్ భగీరథ గేట్‌వాల్ వద్ద రబ్బర్ గ్యాస్ దెబ్బతినడంతో నీరు పెద్ద ఎత్తున వృథాగా రోడ్డుపై ప్రవహించింది. అదే మార్గంలో వెళ్తున్న విజన్ ఆంధ్ర రిపోర్టర్ ఈ విషయాన్ని గమనించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో స్పందించిన అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని నీటి సరఫరాను నిలిపివేసి, నీరు వృథాగా పోకుండా చర్యలు చేపట్టారు.

ఇదిలా ఉండగా, చౌటకూర్ గ్రామంలో గత రెండు రోజులుగా తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు గ్రామ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు పైప్‌లైన్ నుంచి నీరు వృథాగా పోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరించి, భవిష్యత్తులో ఇలాంటి నీటి వృథా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మున్నూరు కాపు సంగం మీటింగులో పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని కాశీ హనుమాన్ ఆలయ సమీపంలోని మున్నూరు కాపు సంఘం 7 పంతల సంఘ సభ్యుల మీటింగ్లో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, కాశీ హనుమాన్ దేవాలయం దర్శించుకుని హనుమాన్ స్వామి ఆశీస్సులు తీసుకున్న వినయ్ కుమార్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి గారిని మరియు మున్సిపల్ చైర్మన్ గారిని వైస్ చైర్మన్ గారిని ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ అని శాలువాతో ఘనంగా సత్కరించిన మున్నూరు కాపు సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ రఘు గారు ఆర్మూర్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి, పార్టీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ కౌన్సిలర్లు నవీన్ గారు ప్రసాద్ గారు మల్లయ్య, గంగోలి గారు తాటి హనుమాన్ గారు ఉపేందర్, డార్లింగ్ రమేష్ ,సుమన్ ,మహేష్ గారు సుధాకర్ , దామోదర్ , మురళి, చిట్టి రెడ్డి , మహేందర్ , ఏలియా రెడ్డి, శ్రీనివాస్ , మంద మహిపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పంటలు ఎండిపోతున్నాయి నీళ్లు వదలండి సారూ

జన్నారం, నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) : పంటలు ఎండిపోతున్నాయి నీళ్లు వదలండి సారూ అని అ న్నదాతలు రోడ్డెక్కి ధర్నా చేపట్టారు. కడెం ప్రాజెక్టు నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని జన్నారం మండలంలోని తిమ్మాపూర్, రాం పూర్, గ్రామాలకు చెందిన రైతన్నలు గురువారం రోజున జన్నారం నుండి లక్షెట్టిపేట వెళ్లే ప్రధాన ర హదారి పై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్య క్షులు జాడి గంగాధర్ మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేయలేమని గత రెండు రోజుల క్రితం వచ్చిన ప్రకటనతో చివరి ఆయకట్టు రైతులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. వరి పంట పొట్ట దశకు వచ్చిన సమయంలో నీళ్లను ని లిపివేయడం అంటే రైతులను నట్టేట ముంచినట్టే నని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30వ తేదీ వ రకు నీళ్లను విడుదల చేయాలని లేకుంటే తీవ్ర న ష్టం కలుగుతుందని అన్నారు. అధికారులు స్పం దించి వెంటనే సాగునీరు విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తప్ప వని హెచ్చ రించారు. విషయం



తెలుసుకున్న ఎస్ఐ ఉదయ్ కిరణ్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించి ధర్నాని విరమింపజేశా రు. ఈ కార్యక్రమంలో రైతులు జునుకూరి మల్ల య్య, జాడి రాజన్న, పోషన్న, లక్ష్మణ్, శంకరయ్య, బాలరాజు, రాంపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్, జాడి లచ్చన్న, శంకర్ ,లక్ష్మణ్, గుండా లచ్చన్న, గుండా నరసయ్య, వెంకటేష్, జితేందర్, గోపాల్, తిమ్మా పూర్ ఉపస ర్పంచ్ నగేష్, బానయ్య ఆయా గ్రామా లకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ -పంటల సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...

రేగొండ,నవంబర్ 5(విజన్ ఆంధ్ర) : ఎల్‌నినో ప్రభావంతో రబీ సాగులో రైతులు ఎదుర్కొనే పరిస్థితులు, నీటి కొరత వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పొలం బాట పట్టి రైతుల చెంతకు వెళ్లారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వ్యవసాయ బోర్లు, ఇతర సాగునీటి వనరుల పరిస్థితిని వివరిస్తూ పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటును దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సీజన్‌లో పంటల సాగు విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే పంటల సాగు చేపట్టాలని, వరికి బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యుత్ సరఫరా అందుబాటులో ఉన్నప్పటికీ భూ గర్భ జలాలు తగ్గి బోర్లలో ఆశించిన స్థాయిలో నీరు లభించడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో నీటి లభ్యతను అంచనా వేయకుండా వరి సాగు చేపడితే నీటి కొరత ఏర్పడి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ



అధికారులు పంటల ఎంపికపై రైతులకు అందిస్తున్న సూచనలు పాటించాలని సూచించారు. వ్యవసాయ, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. సరైన సమయంలో పంటల సాగును ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు పెట్టుబడి నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు పంట పొలాల్లో ఫామ్ పాండ్స్, పర్యూలేషన్ ట్యాంకులు ఏర్పాటు చూసుకోవాలి స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేతా, సర్పంచ్ సబిత ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో రిజర్వేషన్లు అమలు చేయాలి

- బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణకు వినతి

బెల్లంపల్లి నవంబర్ 5 విజన్ ఆంధ్ర : సింగరేణి సంస్థలో రిజర్వేషన్ల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిలుక రాజనర్సు కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ డైరెక్టర్లు గౌతమ్ పోట్రూ, వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో రిజర్వేషన్ల నిబంధనల ప్రకారం నియామకాలు చేపట్టాలని, ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరారు. రిజర్వేషన్ల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు సంబంధించి చట్టపరమైన ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సింగరేణి సంస్థలోనూ వాటిని అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలపై డైరెక్టర్లు సానుకూలంగా స్పందించడంతో చిలుక రాజనర్సు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిఖని గని గుర్తింపు సంఘం కార్యదర్శి రత్నం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో ఘనంగా మాజీ సైనికుల ర్యాలీ, సైనిక మేళా

మహా బూబ్ నగర్ : మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన మాజీ సైనిటి టికుల ర్యాలీ, సైనిక మేళాకు సుమారు 1,000 మంది మాజీ సైనికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బ్రిగేడియర్ ఎస్. రాజీవ్, డిప్యూటీ జీఓసీ, స్టేషన్ కమాండర్, తెలంగాణ అండ్ ఆంధ్ర సబ్ ఏరియా, సదరన్ కమాండ్ అధికారులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం యుద్ధాల్లో ప్రాణాలు అర్పించిన సైనికుల వీరనారీలను ఘనంగా సత్కరించి, వారికి బహుమతులు ప్రదానం చేశారు. సైనిక మేళాలో భాగంగా సుమారు 110 మంది వీరనారీలు, మాజీ సైనికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. మాజీ సైనికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 438 దరఖాస్తులను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారు.



ఈ సైనిక మేళాలో డైరెక్టర్ ఆఫ్ సైనిక వెల్ఫేర్, ఎక్స్-సర్వీస్‌మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ (ఇసిహెచ్‌ఎస్) వైద్య శిబిరం, జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు పాల్గొని మాజీ సైనికులకు వివిధ సేవలను అందించారు.

సైనిక మేళా

1,000 మంది మాజీ సైనికుల హాజరు

-- 110 మందికి ఉద్యోగ అవకాశాలు

న్యాయ సేవాధికార సంస్థకు చెందిన న్యాయమూర్తి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు వి. వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. నాగేశ్వర్, గౌరవ అధ్యక్షుడు ఎం.ఆర్.కె. రెడ్డి, సలహాదారు కె. వెంకటయ్య గౌడ్, కోశాధికారి రాజవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాములు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ సైనిక వెల్ఫేర్‌తో పాటు జిల్లాకు చెందిన పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మెదక్ /రేగోడ్ నవంబర్ 05(విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన రేగోడు,కొత్వాల్ పల్లి,చౌదర్ పల్లి, గ్రామ ఐకేపీ సంఘాల తరపున మండల తహసీల్దార్ దత్తరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించడం జరిగిందని ఎపిఎం సాయిలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ మాట్లాడుతూ ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రేగోడ్ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461,సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 చెల్లించనున్నట్లు వెల్లడించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ రాజేందర్ పాటిల్, ఎ ఈ వో భూలక్ష్మి,కొత్వాల్ పల్లి సర్పంచ్ ఎం.సంగమ్మ,చౌదరి పల్లి సర్పంచ్ ఆర్. సురేందర్,మాజీ కోషన్ చోటుమియా,కొండాపూర్ సర్పంచ్ పండరి,వెంకట పూర్ సర్పంచ్ సంగమేశ్వర్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా, ఫాజిల్, కొత్వాల్ పల్లి,చౌదరిపల్లి గ్రామ సంఘాల ఐకేపీ మార్కెటింగ్ కమిటీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్ హైస్కూల్లో ట్రాఫిక్ అవగాహన సదస్సు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్లో ఆర్మూర్ ట్రాఫిక్ ఎస్ఐ రఘుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత హెల్మెట్ ధరించడం రోడ్డు దాటే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు చిన్నప్పటి నుంచి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో సెంట్ పాల్ స్కూల్ చైర్మన్ ప్రిన్సిపాల్ మేనేజ్మెంట్ అయోర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కాంతి హై స్కూల్ చైర్మన్ కాంతి గంగారెడ్డి గారిని పరామర్శించిన వినయ్ రెడ్డి.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్ పట్టణంలోని కాంతి హై స్కూల్ చైర్మన్ కాంతి గంగారెడ్డి గారు ప్రమాదవశాత్తు గాయపడ్డారు వారిని పరామర్శించి బాగోగులు తెలుసుకొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు.

ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ ఫౌండేషన్ చైర్మన్ గారు వినయ్ కుమార్ రెడ్డి గారిని మరియు ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గారిని కౌన్సిలర్లని శాలువాతో ఘనంగా సత్కరించి మేమెంటు బహుకరించిన కాంతి గంగారెడ్డి గారు.

వారితో పాటు పాల్గొన్న ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ దామోదర్ గారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబాగౌడ్ గారు కౌన్సిలర్లు ప్రసాద్ గారు డార్లింగ్ రమేష్ గారు నవీన్ గారు సర్పంచులు మహేష్ గారు సుధాకర్ గారు నందిపేట మండల మాజీ అధ్యక్షులు మంద మహిపాల్ గారు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ గారు చిట్టి రెడ్డి గారు కొక్కెర్ భూమా అన్నగారు. రాకేష్ రెడ్డి గారు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో దొంగతనం కేసును ఛేదించిన పుల్కల్ పోలీసులు

చౌటకూర్ నవంబర్ 05 (విజన్ ఆంధ్ర) చౌటకూర్ మండల పరిధిలో ఇటీవల జరిగిన ఆటో దొంగతనం కేసును పుల్కల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి ఒక నిందితుడిని అరెస్టు చేసి, దొంగిలించిన ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పుల్కల్ ఎస్ఐ ఎన్. విశ్వజన్ తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

గత ఆగస్టు 28వ తేదీ అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో, లింగంపల్లి గ్రామానికి చెందిన బేగరి పోచయ్య తన ఇంటి ముందు పార్క్ చేసిన ఆటో (నంబర్: యూ 34 యూ 4380)ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించి, పక్కా సమాచారంతో గురువారం శివంపేటలోని తన నివాసం వద్ద ద్యారంగుల వెంకటేశం (27)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో, పటాన్‌చెరువు మండలం ఇంద్రేశం



గ్రామానికి చెందిన తన స్నేహితుడు వికీ గౌడ్‌తో కలిసి ఈ ఆటోను దొంగిలించినట్లు వెంకటేశం తెలిపాడు.అనంతరం ఈ ఆటోను కల్హేర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన వడ్డె లక్ష్మణ్‌కు విక్రయించారు. దొంగిలించిన ఆటో అని తెలిసినప్పటికీ, లక్ష్మణ్ దానిని రూ. 45 వేలకు కొనుగోలు చేసేందుకు అంగీకరించి, అడ్వాన్స్‌గా రూ. 25

- ఒకరి అరెస్ట్.. ఆటో స్వాధీనం

- మరో ఇద్దరు నిందితులు పరారీ

వేలు చెల్లించాడు. మిగిలిన రూ. 20 వేలు తర్వాత ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. వచ్చిన డబ్బును వెంకటేశం, వికీ గౌడ్ సమానంగా పంచుకున్నారు.

నిందితుడు వెంకటేశం ఇచ్చిన సమాచారం మేరకు, కల్హేర్‌లోని వడ్డె లక్ష్మణ్ ఇంటి వద్ద ఉన్న ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు (ఏ-1) ద్యారంగుల వెంకటేశంను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు (ఏ-2) వికీ గౌడ్, (ఏ-3) వడ్డె లక్ష్మణ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్ఐ విశ్వజన్ పేర్కొన్నారు.

ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా అధికారులు

ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) ఐడీఓసీ కార్యాలయంలో మంచినీరు, జలసిరి పామ్ పాండ్స్, పర్కూలేషన్ ట్యాంకులు,ఇంకుడు గుంతలు నిర్మాణం, వివిజి రాంజీ పథకానికి లేబర్ మొబలైజేషన్, పశువుల మేత, ఆరోగ్య చర్యలు తదితర అంశాలపై పంచాయతి రాజ్, డిఆర్డీఓ, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యుఎస్, పశు సమర్థక, గృహ నిర్మాణ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రాబోయే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి వనరులు, నీటి సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు నిరంతరాయంగా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో తాగునీటి అవసరాలను ముందుగానే గుర్తించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. నీటి సరఫరాలో సమస్యలు తలెత్తే గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, తాగునీటి సరఫరాకు సంబంధించిన పైపులైన్లు, ట్యాంకులు, ఇతర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, లేకేజీలను అరికట్టాలని ఆదేశించారు.

జలసిరి పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పనికి సంబంధించి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రజలకు సురక్షితమైన తాగునీటిని నిరంతరాయంగా అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. రూఫ్ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను.పూర్తి చేయాలని స్పష్టం చేసారు. కాటారం డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందని వేగవంతం చేయాలని ఆదేశించారు. పశు



వుల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్, పశుసంవర్ధ క శాఖ డిడి డా కుమారస్వామి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీకాంత్, ఆర్డబ్ల్యూఎస్, .ఎంపిడీవోలు, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం!



ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని బస్టాండ్ వద్ద ఘటన

భీమదేవరపల్లి, నవంబర్ 5 (విజన్ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని బస్టాండ్ వద్ద మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వంగర ఎస్సై ఎం. రాజు తెలిపిన వివరాల ప్రకారం.. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఎం. రాజు వెల్లడించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

బ్యారేజీలు.. భద్రం

కేంద్ర ప్రభుత్వ సంస్థలు, డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచనల ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న మూడు బ్యారేజీలను సురక్షితంగా తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలపై మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

మేడిగడ్డ వద్ద నీళ్లున్నా వాటిని లిఫ్ట్ చేయడం లేదనే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. అక్కడ కనిపించే నీటిని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సాంకేతికంగా లిఫ్ట్ చేయడం సాధ్యం కాదని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్లు ఎల్లంపల్లికి చేరాలంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను మూసివేయాల్సి ఉంటుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మాణ లోపాలున్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు.

దిగువ గోదావరి నీరు వృథాగా పోకుండా దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా నీటిని లిఫ్ట్ చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. దీంతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీటిని అందించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ద్వారా ఏడాదికి సగటున 9.57 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే..ఈ మూడేండ్లలో సగటున 18.13 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసినట్లు చెప్పారు. గతంతో పోలిస్తే 89 శాతం అధికంగా గోదావరి నీటిని వాడుకున్నట్లు వివరించారు. అక్టోబర్? నాటికి దేవాదుల ద్వారా 16.71 టీఎంసీలు, సీతారామ ద్వారా 8.10 టీఎంసీలు లిఫ్ట్ చేసి 24.81 టీఎంసీల గోదావరి జలాలను సద్వినియోగం చేసుకున్నామని వివరించారు.

ఈ సమావేశంలో మూడు బ్యారేజీల పునరుద్ధరణకు రూపొందించిన ప్రణాళికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణం పెరిగిందని, వరి దిగుబడిలో దేశంలోనే రికార్డు సాధించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే మేడిగడ్డ కుంగిపోయిందని, బ్యారేజీల కుంగుబాటుకు దారితీసిన కారణాలను వివరించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే కరువు పరిస్థితుల్లోనూ ఇబ్బందులు ఉండేవి కావని, ప్రాణహిత నీటిని తక్కువ ఖర్చుతో ఎల్లంపల్లికి తీసుకువచ్చే అవకాశం ఉండేదని అన్నారు.

మూడు బ్యారేజీల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. బ్యారేజీల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న తర్వాత మూడు బ్యారేజీల పరిస్థితిపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయించినట్లు అధికారులు వివరించారు. జాతీయ స్థాయి నిపుణులు, కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సంస్థల సహకారంతో అవసరమైన పరిశోధనలు పూర్తి చేసినట్లు తెలిపారు. పునరుద్ధరణకు సంబంధించిన ప్రాథమిక ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని వివరించారు.

మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులకు దాదాపు రూ.4,193 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ లోపాలకు సంబంధించిన మరమ్మతుల వ్యయాన్ని నిర్మాణ సంస్థలే భరించేలా, అదనపు పనుల వ్యయాన్ని ప్రభుత్వం భరించేలా ప్రతిపాదించినట్లు వివరించారు. పనుల్లో జాప్యం జరగకుండా అన్ని ప్రక్రియలను సమాంతరంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు.

పునరుద్ధరణ పనులకు సంబంధించిన తుది అనుమతులను ఈ నెలాఖరులోగా పొందేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఏడాది చివరిలోగా పనులు ప్రారంభించాలన్నారు. బ్యారేజీల నీటి వినియోగ సామర్థ్యాన్ని పునరుద్ధరించే పనులతో పాటు రక్షణ పనులను రెండు దశలుగా విభజించుకోవాలని చెప్పారు. బ్యారేజీల భద్రతకు సంబంధించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, నిర్మాణ సంస్థల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, టన్నెల్స్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరీక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట్ ను కరువు మండలంగా ప్రకటించాలి

- రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం:
- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
- రైతుల పక్షాన ధర్నా.. తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

పెద్ద శంకరంపేట్, నవంబర్ 5: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

మండల కేంద్రంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పెట్టుబడులు కోల్పోయి అప్పుల బాధతో ఇబ్బందులు పడుతున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం కనీసం నష్టపరిహారం అందించకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో చొరవ చూపాలని సూచించారు.

రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, రైతుబంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుబీమా పథకాన్ని కొనసాగించాలని కోరారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెద్ద శంకరంపేట్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ



రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ సర్పంచులు సత్యనారాయణ, శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, రవీందర్, సర్పంచులు కోణం అంజయ్య, సాయిలు, విఠల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు దత్తు, సంగన్న, నాయకులు లింగయ్య, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, సంగమేశ్, రావుజా నాయక్, సాయిలు, బింగో సత్యనారాయణ, శ్రీశైలం, పండరి, రాములు, ప్రవీణ్, అంజయ్య, ఆగమయ్య, చంద్రకాంత్, యాదగిరి, బేతయ్య, మల్లేశం, ప్రభాకర్, దుర్గయ్య, టి మహేష్ గౌడ్, బంచ దుర్గయ్య, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో శ్రీ పూజ స్టోర్స్ 3వ బ్రాంచ్ ఘన ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 5 విజన్ ఆంధ్ర ప్రతినిధి. నగరంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పూజ స్టోర్స్ (ఎఎ ాశీశీయి ఎబఎ) 3వ బ్రాంచ్ యూసుఫ్‌గూడలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది.

యూసుఫ్‌గూడ మెట్రో స్టేషన్ దగ్గర, పిల్లర్ నెం. 1537 వద్ద ఏర్పాటు చేసిన ఈ నూతన షోరూమ్‌ను ముఖ్య అతిథులు ప్రారంభించారు.

ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గారు, వి. శ్రీశైలం యాదవ్ గారు, వి. వెంకట్ యాదవ్ గారు, మల్లికార్జున్ గౌడ్ గారు హాజరై షాప్ యజమాని యుగంధర్ ను అభినందించారు.

2000 సంవత్సరం నుండి పూజా సామాగ్రి రంగంలో విశ్వసనీయతతో సేవలందిస్తున్న శ్రీ పూజ స్టోర్స్‌లో అన్ని రకాల పూజా వస్తువులు, దేవుడి విగ్రహాలు, పూజా సామాగ్రి అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా షాప్ యజమాని యుగంధర్ మాట్లాడుతూ, వినియోగదారుల ఆదరణతోనే 3వ బ్రాంచ్ వరకు ఎదిగామని, ముందు ముందు మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు.

కోయిలకొండ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోయిలకొండ, నవంబర్ 5(విజన్ ఆంధ్ర) : కోయిలకొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో వడ్ల (ధాన్యం) కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు రైతు నాయకులు ఘనంగా ప్రారంభించారు.

మండలంలోని గార్లపహాడ్, పెరికివీడు, మల్కాపూర్, ఆచర్యపూర్, ఇబ్రహీం నగర్, కోయిలకొండ, అంకిల్ల, చందాపూర్ గ్రామాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతులు ఎవరూ దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం



చేసుకోవాలని అధికారులు కోరారు. తేమ శాతాన్ని సరిచూసుకుని ధాన్యాన్ని విక్రయించి, ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొంది రైతులు లబ్ధి పొందాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

వడ్ల కొనుగోలు కేంద్రానికి నేడు ఎమ్మెల్యే రాక

ముధోల్:ఋషఋఎ05:విజన్ ఆంధ్ర. : ముధోల్ : మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శుక్రవారం రానున్నట్లు పిఎసిఎస్ సీఈవో భూమన్న గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. ముధోల్ మండలంలోని విట్టోలి, కారేగాం, చింత కుంట, ఎడ్ బిడ్,చించాల గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఆలూరు ను ఆదర్శంగా తీసుకుని నీటి పొదుపు చర్యలు చేపట్టాలి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 5 (విజన్ ఆంధ్ర)

గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను సంరక్షిస్తూ ప్రతినీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించు కోవడమే లక్ష్యంగా జలసిరి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అందులో భాగంగా ఆలూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా స్థాయి సమావేశం జిల్లాలోని 13 మండలాల ఎంపీడీవోలు 185 మంది పంచాయతీ కార్యదర్శులు వాటర్ మేన్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం అని జిల్లా డి ఆర్డీవో సాయన్న డిపిఓ నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఓ సాయన్న మాట్లాడుతూ ప్రస్తుతం నీటి అవసరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు నీటి వృధాను పూర్తిగా అరికట్టేందుకు పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వినియోగం సరపర నిల్వ సామర్థ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి గుంతల నిర్మాణం బోర్వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించే విధానం నీటి నిల్వకు అవసరమైన నిర్మాణ ల ఏర్పాటు వంటి అంశాలపై వివరించారు. అలాగే గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి సరఫరా మోటార్ల సామర్థ్యానికి అనుగుణంగా వాటిని వినియోగించాలని అవసరానికి మించి మోటర్లు నడపకుండా టైమర్ లను ఏర్పాటు చేసి నిర్ణీత సమయానికి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా మోటార్లకు టైమర్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ నీటి వృధాను తగ్గించవచ్చని అధికారులు వివరించారు. గ్రామాల్లో నీటి సరఫరా పైపులైన్ల లీకేజీలను ఎప్పటి కప్పుడు గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని నీటి ట్యాంకుల నిర్వహణ శుభ్రత నీటి నిల్వ సామర్థ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా సరపర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే విబిజీ రామ్ పథకంపై కూడా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

పథకం లక్ష్యాలు అమలు విధానం గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన పనులు సంబంధిత అధికారుల బాధ్యతల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రణాళికబద్ధంగా చేపడుతూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. జలసిరి కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే సామాజిక బాధ్యతగా భావించాలని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నీటి పొదుపు పై ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఆలూరు గ్రామంలో నీటి పొదుపు నీటి సరఫరాల నిర్వహణలో చేస్తున్న కృషిని గుర్తించి వాటర్ మెన్ సాయిలుకు ఈ సందర్భంగా జిల్లా డిఆర్డిఓ సాయన్న డిపిఓ నాగరాజు శాలువ తో సన్మానించి అభినందించారు.

ఆలూరు గ్రామంలో అమలు చేస్తున్న నీటి పొదుపు విధానాలను ఇతర గ్రామ పంచాయతీలకు కూడా ఆదర్శంగా తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో. జిల్లా డిఆర్డిఓ సాయన్న డిపిఓ నాగరాజు ఎంపీడీవో లక్ష్మారెడ్డి ఎంపీ ఓ గంగ మోహన్ సర్పంచ్ ముక్కెర విజయ్ జిల్లాలోని 13 మండలాల ఎంపీ ఓలు. 185 మంది పంచాయితీ కార్యదర్శులు వాటర్ మెన్లు సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో భూముల వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) క్షేత్రస్థాయిలో భూముల సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు మండలంలోని గౌతంపల్లి గ్రామంలో గురువారం భూముల రీ సర్వే ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా గ్రామ రైతులు అధికారులు తదితరులతో మాట్లాడారు భూముల హద్దులు విస్తీర్ణం ప్రభుత్వ భూములు రైతుల భూములు తదితర అంశాలు ఎక్కడ పొరపాట్లు లేకుండా రికార్డుల్లో వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు భూ రికార్డుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు అధికారులకు రైతులు సహకరించాలని తెలిపారు సర్వే ప్రక్రియ ఏ మేరకు పూర్తయిందని ఇంకా ఎన్ని భూములు వివరాలు నమోదు చేయాల్సి ఉందని అడిగి తెలుసుకున్నారు భూముల వర్గీకరణ స్పష్టంగా ఉండాలని వివరించారు భవిష్యత్తులో భూములకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు తహసిల్దార్ విజయకుమార్ ఎంపీడీవో తరుణ్ అధికారులు సిబ్బంది గ్రామస్తులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఈ-కిడ్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహణ

భైంసా, నవంబర్ 05: విజన్ ఆంధ్ర : భైంసా పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఈ-కిడ్స్ ప్రీమియర్ లీగ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏజీఎం ప్రసాద్ మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థలు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు. ఆటలు విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతగానోదోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు సమప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభు,కోఆర్డినేటర్ వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ హరిత, ఏవో గజ్జరం, వ్యాయామఉపాధ్యాయుడు మురళి,ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కె ఎం. పాండు సేవలు చిరస్మరణీయం..

- ప్రజాహృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు: వీరారెడ్డి నరేందర్ రెడ్డి
- కుత్బుల్లాపూర్ మాజీ సర్పంచ్, తొలి మున్సిపల్ మాజీ చైర్మన్‌కు ఘన నివాళులు
- 8వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మాజీ సర్పంచ్, తొలి కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రజా నాయకులు కీర్తిశేషులు కేం. పాండు గారి సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి కొనియాడారు. కేం. పాండు గారి 8వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేం. పాండు గారు ప్రజా జీవితంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. కుత్బుల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. ప్రజాసేవలో ఆయన అందించిన సేవలు, ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, ప్రజల హృదయాల్లో ఆయన ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేం. పాండు గారికి ఘనంగా నివాళులర్పించారు.

అర్హులైన పేదోళ్లను పక్కన పెట్టి ఉన్నోళ్ళకే ఇందిరమ్మ ఇండ్లు

- మంత్రి పొన్నంకు బాధితుల కన్నీటి మొర
- ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్పంచ్ అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపణ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 5 : ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అర్హులైన నిరుపేదలను పక్కనపెట్టి, ఆస్తులు, ఉద్యోగాలు ఉన్న వారికే పందేరం చేశారంటూ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన పేద నిరుపేద కుటుబాలకు చెందిన బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం రోజున రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో వినతి ప్రతం అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఆస్తులు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలమైన తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని గ్రామ సర్పంచ్, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు నమ్మబలికి చివరికి మోసం చేశారని ఆరోపించారు.కనీస అర్హత లేని వారికి,

అంతస్తుల మేడలు, ఆస్తులు ఉన్నవారితో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికే అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై ఇళ్లను కేటాయించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, అనర్హులను వెంటనే జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అర్హులైన తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని వల్లపు స్వరూప, పూదరి రాధిక, గుడాల హైమ, కట్ల మణెమ్మ, అల్లాడి లత తదితరులు మంత్రిని వేడుకున్నారు.

ప్రభుత్వ పాఠశాల భూ పరిరక్షణకు నవంబర్ 13న భారీ ర్యాలీ!

- విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలతో ర్యాలీకి జేఏసీ పిలుపు
- పాఠశాల స్థలాన్ని శాశ్వతంగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలని డిమాండ్
- ఆక్రమణ ఆరోపణలపై విచారణ జరిపి.. మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరిన నాయకులు

కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (విజన్ ఆంధ్ర): ప్రగతి నగర్ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూ పరిరక్షణ కోసం నవంబర్ 13న భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పాఠశాల భూ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు ప్రకటించారు. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పాఠశాల భూమి పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు.

ఈ సందర్భంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో భారీ స్కూల్ పరిరక్షణ ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. పాఠశాలకు చెందిన స్థలాన్ని శాశ్వతంగా ప్రభుత్వ ఆధీనంలోనే పరిరక్షించాలని, భూమి ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి, సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడుకోవడం ద్వారా భావితరాల విద్యార్థుల భవిష్యత్తును రక్షించుకోవచ్చని నాయకులు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

'పాఠశాల భూమిని కాపాడుకుందాం -- విద్యార్థుల భవిష్యత్తును రక్షించుకుందాం' అనే నినాదంతో నిర్వహించే ఈ ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జేఏసీ నాయకులు ఆకుల సతీష్, వెంకటరామయ్య, మేడా శ్రీనివాస్, మల్యాల రమణి, మురళి, తులసిదాస్, లోకంనాథం, ఎల్లస్వామితో పాటు పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు మండలంలో
మాజీ మంత్రి పర్యటన



చిలిపిచేడ్ నవంబర్ 5 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలోని శీలంవల్లి, ఫ్కె జాబాద్ గ్రామాలలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, బిఆర్ఎస్ఎల్పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు విద్యుత్ కొరత వల్ల ఎండిపోయిన వర్షాకాల పంటపొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించనున్నట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి తెలిపారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘన

యువకుడిని ఆర్డిఓ ఎదుట హాజరుపరిచిన శ్రీరాంపూర్ పోలీసులు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) శ్రీరాంపూర్ ఏరియా అరుణక్క నగర్‌కు చెందిన జలంపల్లి సందీప్,ూ/శీ నాగేష్, వయస్సు 19 సంవత్సరాలు, గతంలో నేరాలకు పాల్పడిన నేపథ్యంలో, సత్ప్రవర్తనతో ఉండేలా ఆర్డిఓ మంచిర్యాల ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని అయితే, బైండోవర్ నిబంధనలను పాటించకుండా సత్ప్రవర్తనకు విరుద్ధంగా వ్యవహరిస్తూ,తిరిగి నేరాలు మరియు గొడవలకు పాల్పడినట్లు పోలీసుల దృష్టికి వచ్చి నందుకు బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆకుల అశోక్ ఆధ్వర్యంలో అతనిని గురువారం , ఆర్డీవో మంచిర్యాల ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆర్డిఓ అతనికి నోటీసులు జారీ చేశారు.

ఆర్డీవో , మంచిర్యాల జారీ చేసిన నోటీసుల ప్రకారం, బైండోవర్‌లో విధించిన షరతులను ఉల్లంఘించినందుకు గడువులోగా రూ. 1,00,000/– జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆకుల అశోక్ తెలిపారు.

బైండోవర్‌లో ఉన్న వ్యక్తులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

పొగమంచు నేపథ్యంలో ప్రత్యేక వాహనాలా తనిఖీలు

- 220కి పైగా వాహనాల తనిఖీ..

- ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘించినందుకు

రూ.1.20 లక్షల జరిమానాలు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 5 విజన్ ఆంధ్ర) చలికాలం నేపథ్యంలో ఉదయం వేళల్లో పొగమంచు అధికంగా ఉండటంతో రహదారి ప్రమాదాల నివారణకు, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

మంచిర్యాల, శ్రీరాంపూర్,సీసీ నస్పూర్,కేతనపల్లి, మంచిర్యాల బైపాస్ రోడ్డు,గద్దెరగడి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాంగ్ పార్కింగ్ చేసిన లారీలు,ఇతర భారీ వాహనాలతో పాటు మొత్తం 220కి పైగా వాహనాలను తనిఖీ చేశారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని మొత్తం రూ. 1,20,000 జరిమానాలు విధించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. చలికాలంలో పొగమంచు కారణంగా రహదారిపై దృశ్యమానత తగ్గి, ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు హెడ్‌లైట్లు, టెయిల్ లైట్లు, ఇండికేటర్లు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.

పొగమంచు ఎక్కువగా ఉన్న సమయంలో వాహనాలను నెమ్మదిగా నడపాలని,ముందు వెళ్తున్న వాహనానికి తగినంత దూరం పాటించాలని, అతివేగానికి దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లు రహదారి పక్కన నిర్లక్ష్యంగా లేదా రాంగ్ పార్కింగ్ చేయకూడదని స్పష్టం చేశారు. వాహనం మరమ్మతులకు గురైనప్పుడు రహదారిపై ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఏసీపీ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనన్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ దీపావళికి ఇందిరమ్మ ఇంట్లోనే దీపం వెలిగించండి

- పేదల ఆనందంలో భాగస్వాములు కండి

- కాంగ్రెస్ శ్రేణులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 05:

ఈ దీపావళి మామూలు దీపావళి కాదు. పేదవాడి కల నెరవేరిన దీపావళి. సొంత ఇంటి కలతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన లక్షలాది కుటుంబాలకు ఈసారి ఇందిరమ్మ ఇళ్లు దీపావళి కానుకగా వచ్చాయి. ఆ ఆనందాన్ని వారితో కలిసి పంచుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ నెల 8వ తేదీన దీపావళి రోజున ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ ప్రాంతంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి, వారితో కలిసి దీపావళి జరుపుకోవాలని సూచించారు. కేవలం శుభాకాంక్షలు చెప్పడమే కాదు, వారి ఇంట్లో కూర్చొని, వారి సంతోషాన్ని చూడాలని, వారితో కలిసి దీపం వెలిగించాలని కోరారు.

పేదల కల నెరవేరిన వేళ

రాష్ట్రంలో ఇందిరమ్మ పేరుతో గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు కొత్త ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఇది కేవలం ఇల్లు కాదు, ఒక కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భవిష్యత్తు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కలను నిజం చేసిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.

ఆ కల నెరవేరిన ఇంట్లో ఈసారి మొదటి దీపావళి. ఆ వెలుగులో కాంగ్రెస్ శ్రేణులు కూడా ఉండాలని, అదే నిజమైన పండుగ అని ఆయన అన్నారు.

గ్రామాల్లో రెండు దఫాలు – హైదరాబాద్ లో లక్ష ఇళ్లు

గ్రామాల్లో ఇప్పటికే రెండు దఫాలలో ఇళ్లు ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ లో లక్ష ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తయింది. చాలా చోట్ల గృహ ప్రవేశాలు కూడా జరిగాయి. కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన కుటుంబాల ముఖాల్లో ఆ ఆనందం చూడాలంటే అది నభూతో న భవిష్యత్ అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

"ఈ పండుగను మనం ఘనంగా ఇందిరమ్మ ఇళ్లలోనే జరుపుకుందాం. పేదవాడి ఇంట్లో వెలిగే దీపమే మన ప్రభుత్వ విజయానికి నిదర్శనం. ఆ దీపం వెలుగులోనే మనం దీపావళి జరుపుకుందాం" అని పిలుపునిచ్చారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు దీపావళి రోజున తమ నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో లబ్ధిదారులను కలిసి, వారికి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కూడా సూచించారు.

జిల్లా అధ్యక్షురాలిగా దండే మేని మంజుల యాదవ్

➜ నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు చలకని వెంకట్ యాదవ్

➜ హాస్టల్ భవనం కోసం లక్ష విరాళం అందజేస్తా



నిజామాబాద్ నవంబర్ 05:(విజన్ ఆంధ్ర) యాదవ సమాజాన్ని ఉద్ధరించేందుకే విద్యావంతుల ఐక్య వేదిక ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు చలకని వెంకట్ యాదవ్ అన్నారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా విద్యావంతుల జిల్లా అధ్యక్షురాలిగా దండే మేని మంజుల యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చలకని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ సమాజాన్ని చైతన్య పరిచేందుకు గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తామన్నారు. జిల్లా అధ్యక్షురాలు మంజుల యాదవ్ మాట్లాడుతూ .. యాదవ సమాజం అభివృద్ధిలో నా పాత్రను గ్రహించి, జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. యాదవ సమాజం అభివృద్ధికి తన వంతు కృషి తప్పక ఉంటుందన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మేమెంతో మాకంత వాట దక్కాలన్న ముందుగా యాదవులలో చైతన్యం రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో పూర్తిస్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి, గ్రామ గ్రామాన ఉన్న యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలో వీడీసీలతో యాదవ కులస్తులు కొంత మేరకు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలోనే యాదవ కులస్తులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్ర రాజధానిలో హాస్టల్ భవనం కోసం లక్ష రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా వెనకడుగు వేయకుండా జాతిని చైతన్యం చేయడంతో పాటు,సంఘ నిర్మాణంతో పాటు విద్యార్థుల అభివృద్ధి విద్యా ఉద్యోగ రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడంలో ముఖ్య భూమిక పోషిస్తామన్నారు ఈ విలేకరుల సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ బైకన్ మహేష్ యాదవ్, ఎర్రం గణేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుజ్జ అశోక్ యాదవ్, కార్యదర్శి రాసగిరి యాదవ్, దినేష్ యాదవ్, స్పోక్స్ పర్సన్ ప్రవీణ్ యాదవ్, కోశాధికారి లక్ష్మణ్ యాదవ్, కార్యవర్గ సభ్యులు గంగాధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సంజీవ్ యాదవ్, అనూష యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు ఐడీ కార్డులు..

➜ రుణాల మంజూరుకు చర్యలు!

➜ కొత్తగా వీధి వ్యాపారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని నిర్ణయం

➜ అర్హులైన వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు అందించాలని సూచన

➜ ప్రతి వార్డులో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన స్థలాల గుర్తింపు



కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (విజన్ ఆంధ్ర): వీధి వ్యాపారుల సంక్షేమం, వారి జీవనోపాధికి భరోసా కల్పించే దిశగా గాజులరామారం సర్కిల్‌లో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట రాములు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో కొత్తగా వీధి వ్యాపారులను గుర్తించి, అర్హులైన వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అలాగే అర్హత కలిగిన వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం కింద రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రతి వార్డులో వెండింగ్ జోన్ల ఏర్పాటు సీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి వార్డులో వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్‌కు మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన వ్యాపార నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసీపీ శ్రీమతి సుమిత్ర, డిప్యూటీ ఇంజనీర్ (ఎస్‌డబ్ల్యూఎం) నిఖిల్ రెడ్డి, గుడ్ మార్నింగ్ ఆర్గనైజేషన్ ఎన్‌జీవో ప్రతినిధి మురళీధర్, టీఎల్ఎఫ్ అధ్యక్షుడు దేవకరణ, యూసీడీసీఓ సాయి కృష్ణతో పాటు పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

క్యాటరింగ్ బిల్లుకు లక్ష లంచం.. చివరకు ఏసీబీ వలలో!

➜ చెక్కు కోసం వచ్చిన బాధితుడిని పీల్చి పిప్పి చేశారు

➜ పక్కా ప్లాన్ తో దాడి చేసిన ఏసీబీ

➜ ఇద్దరు అధికారులు అరెస్ట్

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 05: మహబూబ్ నగర్ జిల్లా యువజన ఉ క్రీడా శాఖ కార్యాలయంలో లంచగొండితనం బట్టబయలైంది. ప్రభుత్వ పని చేయాలంటే లంచం ఇవ్వాల్సిందే అన్నట్లు వ్యవహరించిన ఇద్దరు అధికారులు ఏసీబీ వలలో రెడ్ హ్యాండెడ్ గా చిక్కారు. క్యాటరింగ్ బిల్లులను ప్రాసెస్ చేసి చెక్కులు ఇవ్వాలంటే రూ. 1 లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరకు బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వేసి, లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

పట్టుబడిన వారు వీరే..

– ఏ౭–1 : జె. రాజశేఖర్ రెడ్డి – జిల్లా యువజన ఉ క్రీడా అధికారి (ఇ్ఛార్జీ), మహబూబ్ నగర్

– ఏ౭–2 : జి. ఉమేష్ – కంప్యూటర్ ఆపరేటర్, అదే కార్యాలయం

అసలు ఏం జరిగింది?

ఫిర్యాదుదారుడికి సంబంధించిన క్యాటరింగ్ బిల్లులు ఎప్పుడో పెండింగ్ లో ఉన్నాయి. బిల్లులు పాస్ చేసి చెక్కులు ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే. కానీ వారు ఫైల్ కదపలేదు.

బాధితుడు కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదు. చివరకు నిందితులు సూటిగా రూ.1,00,000 ఇస్తేనే పని అవుతుందని చెప్పినట్లు ఏసీబీ తెలిపింది.

దీంతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. రసాయనం పూసిన నోట్లతో వల వేశారు. బాధితుడి నుంచి లంచం సొమ్ము తీసుకుంటుండగా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

అవినీతి నిరోధక చట్టం కింద కేసు

నిందితులపై అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. వీరు ఇంతకు ముందు కూడా ఇలాగే ఎంత మంది నుంచి లంచాలు తీసుకున్నారనే కోణంలో విచారణ జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పని కోసం వచ్చే సామాన్యులను లంచం అడిగి వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ మరోసారి హెచ్చరించింది. ఎవరైనా లంచం అడిగితే వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని సూచించింది. ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లాలో సంచలనం రేపింది. యువతకు క్రీడల్లో ప్రోత్సాహం అందించాల్సిన శాఖలోనే ఇలాంటి అవినీతి బయటపడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



దీపావళి సామాగ్రి వ్యాపారిపై దౌర్జన్యం!

చిప్పలను ధ్వంసం చేసి చంపుతానంటూ బెదిరింపులు

'మా కులవృత్తి ఎలా చేస్తావ్?' అంటూ యువకుడిపై దాడికి యత్నం?

భీమదేవరపల్లి నవంబర్ 5(విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ రోడ్డుపై దీపావళి సామాగ్రి విక్రయిస్తున్న ఓ యువకుడిపై ముల్కనూర్ గ్రామానికి చెందిన ఏదలాపురం రవీందర్ దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. దీపావళి సామాగ్రి వ్యాపారం చేస్తున్న యువకుడిని అడ్డుకోవడమే కాకుండా, అక్కడ విక్రయానికి ఉంచిన దీపావళి చిప్పలను ధ్వంసం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో "మా కులవృత్తి ఎలా చేస్తావ్?" అంటూ యువకుడిని బెదిరించడంతో పాటు, చంపుతానని హెచ్చరించినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. కులవృత్తి పేరుతో ఇతరులు వ్యాపారం చేసుకోకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న యువకుడిపై ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై సంబంధిత పోలీసులు స్పందించి విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికలకు సంబంధించి అందిన దరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి

నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.

భూపాలపల్లి నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డా సుదర్శన్ రెడ్డి సర్ 2026, శాసన మండలి పట్ట భద్రుల ఓటరు నమోదు తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇట్టి సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 పట్ట భద్రుల ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 16,028 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటివరకు 5,703 దరఖాస్తులను పరిశీలించి ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. మరో 9,952 దరఖాస్తులు పరిశీలన దశలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. 2024 పట్ట భద్రుల ఉప ఎన్నికల సమయంలో 12,534 దరఖాస్తులు అందగా, ప్రస్తుత ప్రక్రియలో అంతకంటే అధిక సంఖ్యలో దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు.దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిశీలన చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు.



అదేవిధంగా విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ సూచించారు. వీటి ద్వారా విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు నమోదు విధానం, స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాత ఎన్నికల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఎన్నికల సంగం ఆదేశాల మేరకు విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ హరికృష్ణ, ఎన్నికల విభాగం తహసీల్దార్ విజయ లక్ష్మి, డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత

-- నవంబర్ 6 చివరి గడువు

- ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రులు భాగస్వాములు కావాలి

- మాణిక్యపురం సర్పంచ్ చౌదరపల్లి విజయ్ భాస్కర్ పిలుపు

లింగాల గణపురం నవంబర్ 5 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని పట్టభద్రులందరూ తమ అమూల్యమైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మాణిక్యపురం గ్రామ సర్పంచ్ చౌదరపల్లి విజయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీనే చివరి గడువు ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా గడువులోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల పాత్ర ఎంతో కీలకమని, చదువుకున్న మనమే ప్రజాస్వామ్య బలోపేతానికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.



కావున లింగాల గణపురం మండలంలోని పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ విలువైన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన మనవి చేశారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయించాలి..

- ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, నవంబర్ 5 విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, సంబంధిత అధికారులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలను గుర్తించిన వెంటనే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యుత్, తాగునీరు, సాగునీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. రైతులు జొన్న, మొక్కజొన్న, కూరగాయలు వంటి తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించినట్లు వెల్లడించారు.

అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణా మందిర్ రోడ్ నంబర్ 2లో ధనలక్ష్మి ట్రేడర్స్ ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, తహసీల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు. ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బియ్యం వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం విక్రయించాలని సూచించారు.

26 కిలోల బీపీటీ న్యూ రైస్ బస్తా రూ. 1,430, స్టీమ్ రైస్ రూ. 1,560, హెచ్‌ఎంటీ స్టీమ్ రైస్ బస్తా రూ. 1,898 చొప్పున విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ప్రాంతాల్లో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశామని, భీమారం, శక్తి పేటలోనూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అనంతరం తాండూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్‌తో కలిసి సందర్శించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తులను రికార్డులతో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నాయబ్ తహసీల్దార్ కల్పన, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎండిన పంటలు పరిశీలించనున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



హత్నూర, విజన్ ఆంధ్ర 05:: వర్షాకాలంలో సాగు చేసిన వరి వంట ఎక్కువ శాతం ఎండి పోవడంతో వాటిని పరిశీలించడానికి హత్నూర మండలంలోని పలు గ్రామాలను సందర్శించడానికి మాజీమంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రానున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి తెలిపారు. మండలంలోని సిరిపుర, నస్తిపూరు గ్రామ శివారులో ఎండిపోయిన వరి పంటను పరిశీలించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రావడంతో హత్నూర మండలంలోని సర్పంచులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసిలు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి నవంబర్ 5 విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగది, భోజనశాల పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని . ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి. విద్యార్థినులకు గణితంలో అందిస్తున్న బోధన, వారి అభ్యసన స్థాయిని పరిశీలించి పలు సూచనలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు నివాళులు

- నివాళులర్పించిన సర్పంచ్ పారిజాత సురేష్, ఉపసర్పంచ్ వినోద్

విజన్ ఆంధ్ర పెద్ద వంగర నవంబర్ 5 పెద్దవంగర గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యురాలు వల్లపు సబితా కుమార్ తండ్రి వల్లపు రామస్వామి (75) గురువారం తెల్లవారుజామున వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, ఉపసర్పంచ్ అనపురం వినోద్ రామస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నరేష్, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, వల్లపు రామస్వామి కుమార్, వల్లపు యాకయ్య తదితరులు పాల్గొని రామస్వామికి నివాళులర్పించారు.



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



హత్నూర, విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండలం గుండ్ల మాచూనూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ శ్రీహరి ఆధ్వర్యంలో ముమ్మర చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఎనిమిదవ వార్డులో నీటి సమస్య తలెత్తడంతో సమస్య పరిష్కారానికి నూతన పైప్లైన్ నిర్మాణం పనులు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండటంకోసం ముందస్తు చర్యగా గ్రామంలో పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ శ్రీహరి తెలిపారు అదేవిధంగా గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యతాపరంగా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా గ్రామం పరిధిలోని పలు పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న పాలకవర్గం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. గుండ్ల మాచర్లూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజల సహ కారం పాలకవర్గ సహకారంతో ముందుకు వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ శంకర్ వార్డు సభ్యులు రమేష్, భద్రేజ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ నుంచి సిద్దిపేటకు నూతన బస్సు సర్వీసు ప్రారంభం

- ప్రయాణికులకు మరింత సౌకర్యం విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయోజనం



దౌల్తాబాద్,నవంబర్ 5(విజన్ ఆంధ్ర): మండల ప్రజల చిరకాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని దౌల్తాబాద్ నుంచి జిల్లా కేంద్రమైన సిద్దిపేటకు నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో ఈ బస్సు సర్వీసును ప్రారంభించడంతో మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల కేంద్రం నుంచి సిద్దిపేటకు నిత్యం వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, చిరు వ్యాపారులు, ఇతర పనులపై జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులకు ఈ నూతన బస్సు సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటివరకు ప్రయాణానికి ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గి, ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

ప్రజల అవసరాలను గుర్తించి రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు వంశీ, లక్ష్మి, చందర్, బీఆర్ఎస్ నాయకులు నరేష్, పవన్, నర్సింహులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



దౌల్తాబాద్,నవంబర్ 5(విజన్ ఆంధ్ర): రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి సూచించారు. దౌల్తాబాద్, సూరంపల్లి, లింగరాజుపల్లి, గువ్వలేగి, గోవిందాపూర్, ఉప్పరపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ఐకేపీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వరి కోతలు పూర్తయిన వెంటనే రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ తహశీల్దార్ ఉదయశ్రీ, ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, ప్రకాశ్,అల్లి శేఖర్ రెడ్డి, ఉప్పల దాసు, జాంగీరవ్వ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్,ఐకేపీ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి



లక్షెట్టిపేట నవంబర్05(విజన్ ఆంధ్ర) మండలంలోని బలరావుపేట గ్రామానికి చెందిన మండే పోచయ్య అనే 46 సంవత్సరా ల వ్యక్తి పాముకాటుతో మృతి చెందాడు. మృతుడు గురు వారం ఉదయం తన వరి పొలంలో పనిచేయడానికి వెళ్లగా అక్కడ పొలంలో పాము కాటు వేయగా వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.